గుండె చాటుగా ఇన్నినాళ్లుగా ఉన్న ఊహలన్నీ ఉన్నపాటుగా హంసలేఖలై ఎగిరి వెళ్లిపోనీ నిన్ను కలుసుకోనీ

గుండె చాటుగా ఇన్నినాళ్లుగా ఉన్న ఊహలన్నీ ఉన్నపాటుగా హంసలేఖలై ఎగిరి వెళ్లిపోనీ నిన్ను కలుసుకోనీ

నిన్ను కలుసుకోనీ విన్నవించుకోనీ ఇన్నాళ్ల ఊసులన్నీ

నీలిమబ్బులో నిలిచిపోకలా నీలిమబ్బులో నిలిచిపోకలా నింగి రాగమాల

నీలి ముసుగులో మెరుపుతీగలా దాగి ఉండనేల

కొమ్మకొమ్మలో పూలుగా దివిలోని వర్ణాలు వాలగా కొమ్మకొమ్మలో పూలుగా దివిలోని వర్ణాలు వాలగా

ఇలకు రమ్మని చినుకు చెమ్మని చెలిమి కోరుకోనీ నిన్ను కలుసుకోనీ

గుండె చాటుగా ఇన్నినాళ్లుగా ఉన్న ఊహలన్నీ ఉన్నపాటుగా హంసలేఖలై ఎగిరి వెళ్లిపోనీ నిన్ను కలుసుకోనీ

నిన్ను కలుసుకోనీ విన్నవించుకోనీ ఇన్నాళ్ల ఊసులన్నీ

రేయి దాటని రాణివాసమా రేయి దాటని రాణివాసమా

అందరాని తారా నన్ను చేరగా దారి చూపనా రెండు చేతులారా

చెదిరిపోని చిరునవ్వుగా నా పెదవిపైన చిందాడగా చెదిరిపోని చిరునవ్వుగా నా పెదవిపైన చిందాడగా

తరలిరమ్మని తళుకులిమ్మని తలపు తెలుపుకోనీ నిన్ను కలుసుకోనీ

గుండె చాటుగా ఇన్నినాళ్లుగా ఉన్న ఊహలన్నీ ఉన్నపాటుగా హంసలేఖలై ఎగిరి వెళ్లిపోనీ నిన్ను కలుసుకోనీ

నిన్ను కలుసుకోనీ విన్నవించుకోనీ ఇన్నాళ్ల ఊసులన్నీ

గుండె చాటుగా ఇన్నినాళ్లుగా ఉన్న ఊహలన్నీ ఉన్నపాటుగా హంసలేఖలై ఎగిరి వెళ్లిపోనీ నిన్ను కలుసుకోనీ

నిన్ను కలుసుకోనీ విన్నవించుకోనీ ఇన్నాళ్ల ఊసులన్నీ

www.telugulyrics.org



Contributed By: Bala Nagendra Nandigama